


# ఘనంగా ముగిసిన సంక్రాంతి వైపిఎల్ టోర్నమెంట్.....

- యువత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి..
- క్రమశిక్షణ, అంకితభావంతో కృషి చేస్తే ఏ రంగంలోనైనా విజయం ఖాయం.
- విద్యా, క్రీడా రంగాల్లో యువతను ప్రోత్సహించడమే తన లక్ష్యం...
- యువజన నాయకుడు, సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్
- క్రీడలతో శారీరక దారుఢ్యం, యువత మధ్య స్నేహభావం:దంటు జగదీశ్వర్.

మర్రిగూడ,శాసన సభ :యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణ, అంకితభావంతో కృషి చేస్తే విజయం తప్పకుండా దరిచేరుతుందని యువజన నాయకుడు, సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు.మర్రిగూడ మండల పరిధిలోని యరగండ్లపల్లిలో సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ ముత్యాలమ్మ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో వారం రోజుల నుంచి వైపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. శుక్రవారం ఫైనల్ మ్యాచ్ ముగియడంతో సంతోష్ యాదవ్ విజేతలకు నగదు తో పాటు ట్రోఫీలను అందజేశారు.

విజేతలకు మొదటి బహుమతి శ్రీరామ్ జట్టుకు రూ.25 వేలు, ద్వితీయ బహుమతిసాయిశ్వర్ జట్టుకు రూ.15 వేలతో పాటు తృతీయబహుమతి అభి జట్టుకు రూ. 10 వేల తో పాటు మెమెంటోల ను మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్ తో కలిసి ఆయన అందజేశారు. టోర్నమెంట్ లో పాల్గొన్న మిగతా టీమ్ లకు ప్రోత్సాహక బహుమతులను, ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా సంతోష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం గల క్రీడాకారులకు కొదవలేదన్నారు. తరచూ పోటీలను నిర్వహించడం క్రీడాకారు ల్లోని నైపుణ్యం వెలుగులోకి వస్తుందన్నా రు.

యువతను విద్య, క్రీడా రంగాల్లో ప్రోత్సహించేందుకు తాను ఎల్లప్పుడు




సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. గ్రామంలోని యువతీ యువకులు అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చదువు కోసం యువతకు కావలసిన మెటీరియల్ ను అందిస్తానని తెలియజేశారు .రాజకీయంగా, ఉద్యోగాలపరంగా ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. యువతలో స్ఫూర్తిని నింపేందుకు గ్రామంలో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువతి యువకులను శాలువాతో సన్మానించి మెమోంటోలను అందజేశారు.దంటు జగదీశ్వర్ మాట్లాడుతూ....గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల్లోని క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఈ టోర్నమెంట్ దోహదం చేస్తుందని అన్నారు. క్రీడారులను వెలికితిసేందుకు ఏర్పాటు ఈ టోర్నిని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యం, యువత మధ్య స్నేహభావం పెరుగుతాయన్నారు. యరగండ్లపల్లిలో సంతోష్ యాదవ్ టోర్ని నిర్వహించడం గొప్ప విషయమన్నారు.క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగి గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవా లన్నారు. నేటి గెలుపును భవిష్యత్తుకు బంగారు బాటలుగా మలు చుకోవాలని, అలాగే ఓటముల నుంచి పాఠాలు నేర్చుకుంటూ గెలుపునకు ప్రయత్నం సాగించాలని ఆయన యువకులకు సూచించారు.అనంతరం సంతోష్ యాదవ్ తండ్రి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైనప్పటికీ యువతను నిరుత్సాహపరచకుండా టోర్నమెంటును విజయవంతంగా నిర్వహించినందుకు గ్రామ పెద్దలు సంతోష్ యాదవ్ ను అభినందించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు కుక్కడపు యాదయ్య గౌడ్, డా. రమణ, నాయకులు, క్రీడాకారులు,ఆర్గనైజర్ లు పాల్గొన్నారు.

